వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 58
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
నవంబర్ 16, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## ఘనంగా మామిడి శ్రీదీప్ అక్షరాభ్యాసం

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని తెలంగాణలో పవిత్ర దేవాలయంగా బాసిల్లుతున్న బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో శుక్రవారం మామిడి శ్రీదీప్ అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవ మూర్తి–సంధ్యారాణి కూతురు మామిడి ఉషశ్రీ, అల్లుడు ప్రదీప్ కుమారుడైన శ్రీదీప్ అక్షరాభ్యాసం బాసరలో జరిపించారు. ఈ సందర్భంగా వేదమూర్తులైన బ్రాహ్మణుల చేత చిన్నారికి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని పూర్తి చేయించారు.

– వరంగల్ వాయిస్, హనుమకొండ



# సత్తా చాటుదాం

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

- 19న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం
- అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- టెక్స్ టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలు
- వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- పర్యటన విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలంటూ పిలుపు
- పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనను విజయవంతం చేయాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ఈ నెల 19న సీఎం వరంగల్ రానున్నట్లు ఆమె ప్రకటించారు. అదే రోజు నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. అదే విధంగా కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ కు భూములు ఇచ్చిన 863 మంది రైతులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పట్టాలు కూడా పంపిణీ చేసేందుకు సిద్ధపడుతోంది. అందులో భాగంగానే శనివారం హనుమకొండ నయీంనగరలోని శ్రీ రస్తు కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖతో పాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు పాల్గొని పర్యటన విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.

- వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి



వివరాలు2లో..



## కేటీఆర్ ప్రజలను రెచ్చగొడుతుండ్రు..

- ఇక్కడే మొదటి విజయోత్సవ సభ
- పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



8లో..

## లోపాలు లేకుండా చూడండి

- సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు



6లో..

## బుగులోనిలో భక్తుల కోలాహలం

- కొనసాగుతున్న జాతర
- మొక్కులు సమర్పించుకున్న ప్రముఖులు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరుగుతున్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తులతో కొలహాలంగా మారింది. శనివారం జాతరలో స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించారు. తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారితోపాటు పలువురు ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.

– వరంగల్ వాయిస్, రేగొండ



# సత్తా చాటుదాం..

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

- 19న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభం
- అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- టెక్స్ టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఇంటి పట్టాలు
- వరంగల్ జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- పర్యటన విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలంటూ పిలుపు
- పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి** : నవంబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హనుమకొండ నయీంనగరలోని శ్రీ రస్తు కన్వెన్షన్ హాల్ లో శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి సురేఖ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గడప గడపకు చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి సురేఖ కోరారు. సీఎం పర్యటనను విజయవంతం చేసే దిశగా పార్టీ కేడర్ సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. అదే రోజు కాళోజీ కళా క్షేత్రం ప్రారంభోత్సవంతో పాటు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో సీఎం పాల్గొననున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, బలరాం నాయక్, హనుమకొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి, పలువురు కార్పొరేషన్ చైర్మన్ లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ..

కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్కుకు భూములు ఇచ్చిన 863మంది రైతుల కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ చేయనున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రకటించారు. టెక్స్ టైల్స్ పార్కుకు భూములు ఇచ్చిన రైతులకు ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అదేవిధంగా ఇల్లు మంజూరి చేయాలని తాను చేసిన విజ్ఞప్తి మేరకు శనివారం 863 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.





# కేటీఆర్ ప్రజలను రెచ్చగొడుతుండ్రు..

- ఇక్కడే మొదటి విజయోత్సవ సభ
- పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫార్మా సిటీ పేరుతో కేటీఆర్ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ నయింనగరలోని శ్రీ రస్తు కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేటీఆర్, హరీశ్ రావులపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసేందుకు కేటీఆర్, హరీశ్ రావులు కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు.

### ఇక్కడే విజయోత్సవ సభ..

రాణి రుద్రమదేవి ఏలిన ఖిల్లా ఓరుగల్లు జిల్లాలో మొట్ట మొదటి విజయోత్సవ సభ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిర్ణయించిందని బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. గడిచిన 11నెలలుగా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధిలో దూసుకుపోతున్నామని వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో మన పనీతిరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రతిపక్షం సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నప్పటికి నిజమైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వారు ఎన్ని అప్రజాస్వామిక పనులు చేసినా కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామిక పద్ధతిలోనే ముందుకు వెళుతుందన్నారు.

### కీలక ప్రకటణ..

ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిపించనున్నట్లు పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. అదే విధంగా నగరంలోనూ అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వవిప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగారాజు, గండ్ర సత్యనారాయణ రావు, డాక్టర్ మురళి నాయక్, మేయర్ గుండు సుధారాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, పైడాకుల అశోక్, ప్రకాష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, టీపీసీసీ నాయకులు, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ గా అవకాశం ఇవ్వండి..

- కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాకాంత్ రెడ్డి దంపతులు పీసీసీ అధ్యక్షుడికి వినతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు శనివారం నగరానికి వచ్చిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తక్కలపల్లి సాగరిక రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కాజీపేట లోని ఫాతిమా జంక్షన్ లో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడిని గజమాలతో సన్మానించారు. అనంతరం ఉప ఎన్నికలో అవకాశం కల్పించాలంటూ రమాకాంత్ రెడ్డి దంపతులు ఆయనకు వినతిపత్రం అందించారు. కళాశాల రోజుల్లోనే ఎన్ఎస్ యూఐ విభాగంలో చేరి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి బాటలు వేసినట్లు చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పార్టీకి మా తాతలు, మా తండ్రి, రెండు తరాల మా కుటుంబం చేసిన సేవలను గుర్తించి రాబోయే బైఎలక్షన్ లో 61 డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీ చేసేందుకు పార్టీ టికెట్ ఇప్పించి, ఆశీర్వదించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్ నాయక్, అభినయ్, లక్ష్మణ్ నాయక్, లింగమూర్తి, ప్రశాంత్, రమేష్, రవి, నరేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు పత్రికలు

## కేయూ జర్నలిజం విభాగాధిపతి డా.సంగని మల్లేశ్వర్



**వరంగల్ వాయిస్, కేయూ :** ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజల పక్షాన నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ చెప్పారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ ఎప్పుడు చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై దృష్టి పెడతాడన్నారు.ఇది ఒక విలేకరిగా వారి బాధ్యత అని,సమాజంలో జరిగే అవినీతి,అక్రమాలపై రాస్తున్న కథనాలు జీర్ణించుకోలేని పాలకులు భౌతిక దాడికి దిగడం ముమ్మాటికి అది సమాజంపై దాడే అన్నారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సు మేరకు 1966 నవంబర్ 16న ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవం నిర్వహించు కుంటున్నామన్నారు. పత్రికలు నిజాన్ని నిర్భయంగా,స్వేచ్ఛగా, రాజకీయాలకు అతీతంగా రాయాలని అన్నారు. ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న జర్నలిస్ట్ లపై దాడులు, భద్రత వ్యవస్థ పనితీరుకు అద్దం పడుతున్నాయన్నారు. ఇలా అనేకమంది జర్నలిస్టులపై రోజు రోజుకు ఏదో ఒక చోట దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు.దాడికి పాల్పడిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నో కష్టాలకోర్చి అనేక వాస్తవిక స్థితిగతుల సమాచారాన్ని ప్రజలకు చేరవేసే జర్నలిస్టులకు సమాజంలో ఎంతో గౌరవం ఉంటుందన్నారు.కానీ, అదేస్థాయిలో వారు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో ఒత్తిళ్లను తట్టుకోవాల్సి ఉంటుంది.తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి నిజా నిజాలను నిగ్గు తేల్చి ప్రజల ముందుంచుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగం అధ్యాపకులు డా.శ్రీకాంత్ యాదవ్, కంజర్ల నర్సింహా రాములు, డా.వంగాల సుధాకర్, డా.మోటె చిరంజీవి, ఈర్ల సురేందర్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచలోహ విగ్రహాల చోరి



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో గల శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవాలయంలో దొంగలు పంచలోహ విగ్రహాలను దోచుకెళ్లారు. పురాతన కాలం నాటి ఈ దేవాలయంలో సుమారు ఆరుకిలోల బరువున్న పంచలోహ విగ్రహాలకు పురాతన కాలం నుంచి దేవాలయంలో పూజలు అందుకుంటున్నాయి. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం పగలగొట్టి దేవాలయంలోకి ప్రవేశించి విలువైన పంచలోహ విగ్రహాలతో ఉన్న సీతా రాముడు, లక్ష్మణుడు విగ్రహాలను దొంగలించారు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఆలయానికి చేరుకొని దర్యాప్తు చేయడంతో పాటు డాగ్ స్క్వాడ్ తో తనిఖీ చేసి, వేలి ముద్రలు సేకరించారు. పంచలోహ విగ్రహాల విలువ సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఉంటుందని సమాచారం. కాగా, ఇదే ఏడాది ఎండాకాలంలో అంబాల శివారులో గల దేవాలయంలో దొంగలు అమ్మవారి ముక్కు పుడకతో పాటు, హుండీని దొంగలించిన సంగతి తెలిసిందే.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**వరంగల్ వాయిస్, ములుగు :** జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా ములుగు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మూడవ రోజున గ్రంథాలయ పితామహుడు ఎస్వీ రంగనాథన్ ను పూలమాలవేసి స్మరించుకోబడింది. తదుపరి ములుగు జిల్లా ప్రముఖ కవులతో కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా సీనియర్ సిటిజన్ అధ్యక్షుడు, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రముఖ కవి దుర్గం సూరయ్య సభా అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు కే.సాదయ్య, కొండే.శ్రీనివాస్, చల్లగురుకుల రాజు, ఈ.లెనిన్, ఎండీ హమీద్, ఎస్.నాగేందర్, ఎస్. రాజమౌళి, బైకానీ రాజు, వేములపల్లి కుమార్ స్వామి పాల్గొనడం జరిగింది. తదుపరి దుర్గం సూరయ్య జనరల్ హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎస్.నిఖిల్, గ్రంథపాలకులు బి.సమ్మక్క, కంప్యూటర్ ఆపరేటర్ బి.రాకేష్, సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర స్రవంతికి భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు, సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ సూర స్రవంతికి సోషల్ సర్వీస్ విభాగంలో భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డు పొందారు. సూర స్రవంతి ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సూర స్రవంతి చేస్తున్న సేవలను గుర్తించి స్పూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ సూర స్రవంతి చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన స్పూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో హానర్ విశ్లేషించి గౌరవప్రదంగా భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సూర స్రవంతికి భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డు అందించారు. సామాజిక సేవలో ఎప్పుడు ముందుండే సూర స్రవంతి ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విద్యార్థులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రమేష్, ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, గంగా రజినీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఏకశిల విద్యార్థి




**వరంగల్ వాయిస్, దామెర :** స్థానిక ఏకశిల ప్రైమ్ పాఠశాలకు చెందిన అమురాజు నిఖిల్ 8వ తరగతి ఇటీవల జిల్లా స్థాయిలో నిర్వహించిన 68వ ఎస్ జీఎఫ్ వాలీబాల్ అండర్-14 సంవత్సరాల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి మెదక్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఏకశీల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని అభినందించి విద్యార్థులు క్రీడలలో మరింత ఉన్నతంగా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలలో రాణించాలని, క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థి విజయానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు మంచినీళ్ల రమ్య ప్రభాకర్, కొమ్ము విజయ్, పసుల శ్రీకాంత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జి విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటాపూర్ మండలంలోని ఇంచన్ చెరువుపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో ములుగు జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్. కె.కొమరయ్య పాల్గొని రైతులకు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వలన కలుగు లాభాలను, గర్భధారణ రేటు పెంచడానికి సూచనలను తెలియజేశారు. ఈ పథకంలో ఒక లింగ నిర్ధారిత వీర్య నాలిక ధర రూ.675/ రైతు వాటాగా రూ.250/, ప్రభుత్వం రూ. 425/సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుంది. ఒకే పశువుకు వరుసగా రెండు ఎదలలో లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేసినప్పటికీ చూలు కట్టకపోతే రైతు రెండుసార్లు చెల్లించిన వాటా ధనం రూ. 500/ తిరిగి రైతు ఎకౌంటుకు తెలంగాణ పశుగణాభివృద్ధి సంస్థ జమ చేస్తుంది. మొదటి కృత్రిమ గర్భధారణ విఫలమై, రెండవ కృత్తిమ గర్భధారణ ద్వారా మగ దూడ జన్మిస్తే రూ.250/ తిరిగి రైతుకు జమ చేయబడును. ఈ పథకంలో నల్ల జాతి పశువులకు ముర్రా జాతి వీర్యం, తెల్లజాతి పశువులకు సాహివాల్, గిర్, హెచ్ఎఫ్, జెర్సీ సంకర జాతుల వీర్యం అందుబాటులో ఉంటుంది. కాబట్టి, రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పాల దిగుబడి పెంచి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. మేలు జాతి ఆడ దూడల సంఖ్యను పెంచుకొని పశు పోషణను మరింత లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 75దూడలకు నట్టల నివారణ మందులు, 124 పశువులకు గర్భస్థ వ్యాధి నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్ వైజర్ ఐలుమల్లు, గోపాలమిత్రులు శ్రీనివాస్, సత్తి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇంచన్ చెరువుపల్లి గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ థామస్ లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక సెయింట్ థామస్ (నిట్ వరంగల్)ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అనంతరం వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక పండుగ గా నిర్వహించారు. 1982లో విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాధికారంలో భాగస్వాములను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతం కోసం టీడీపీ సభ్యత్వాల నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు కమిటీ సభ్యులు వరంగల్ ఈస్ట్ చిలువేరు రవీందర్, వరంగల్ పార్లమెంటు కమిటీ సభ్యులు వరంగల్ లిస్టు కాంట్రాక్ట్ శ్రీకాంత్, సుధాకర్, సింగారపు దేవేందర్ రాజు, తవుటం సంపత్ కుమార్, గణేష్ సింగ్, కాండ్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, బేరా సాంబయ్య, బరిగల ప్రభాకర్, కాండ్రాతి రవి, ఎన్టీఆర్ మొగిలి, బజ్జూరి వీరేశం తదితరులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## న్యాయవాదులకు వ్యాస రచన పోటీలు




**వరంగల్ వాయిస్, న్యాయ విభాగం :** ఈ నెల 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీపీసీసీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రస్తుత కాలంలో రాజ్యాంగం ప్రాముఖ్యత అనే అంశంపై ఆసక్తి ఉన్నటువంటి ప్రతీ న్యాయవాది రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలో పాల్గొనాలని తెలుపుతూ శనివారం వరంగల్ అదాలత్ లోని బార్ అసోసియేషన్ హల్ లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అందులో పాల్గొనే న్యాయవాదులు తప్పకుండా క్రింది నియమాలను పాటించాలని కేవలం ఆన్ లైన్ లో ఈ నెల 20న సాయంత్రం 5గంటల లోపు పీడీఎఫ్ రూపం లో పూర్తి పేరు, తండ్రి పేరు, బార్ అసోసియేషన్ పేరు తో ఈ–మెయిల్: mrzameers@yahoo.co.in సమర్పించాలని కోరారు. విజేతలకు బహుమతులు నవంబర్ 24న గాంధీ భవన్, నాంపల్లిలో పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ముదసిర్ అహ్మద్ క్వాయ్యుమ్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, వేముల రమేష్, కునూర్ రంజిత్ గౌడ్, జిల్లా కన్వీనర్ కొక్కొండ రమేష్, గన్ను హరి హర కుమార్, దయాన్ శ్రీనివాస్, రవికుమార్, రజినీకాంత్, రవీందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను మరిస్తే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదు




**ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే..**

**సీపీఐ 100 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించాలి**

**రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచిన ఇప్పటివరకు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని, రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఇప్పటివరకు వానకాలం, యాసంగి రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం రైతు భరోసాను ఆలస్యమైన రెండు దఫాల రైతు భరోసా రైతుల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా ప్రభుత్వమే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల వద్ద మోసపోకుండా అవినీతికి తావు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి పర్యవేక్షించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తుందని,సంవత్సర కాలం సమయం మిత్రపక్షంగా ఉండి ఇవ్వడం జరిగిందని, వెంటనే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ సీపీఐ అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ మీటింగ్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీపీఐ 100 ఏళ్ల వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా పార్టీ వంద సంవత్సరాల వేడుకలు సీపీఐ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. శతాబ్ద కాలంగా ఎన్నో పార్టీలు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ప్రారంభించి కనుమరుగయ్యాయని అన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులు ఎర్రజెండా పార్టీ అని, దేశంలో పేదల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలు సీపీఐ జెండా ఎగురవేసి ఘనంగా 100సంవత్సరాల వేడుకలు నిర్వహించాలని దానికి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యత




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ కేయూ దగ్గ లోని మా సాయి భోధివృక్ష స్కూల్ లో "స్టాండ్ ఫర్ చైల్డ్ రైట్స్ – నో చైల్డ్ లెఫ్ట్ బిహైండ్ " (stand for child Rights –No Child Left Behind) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి ప్రారంభించారు. అనంతరం పిల్లలు పాడిన పాటలు, డాన్సులు అతిథులను అలరించాయి. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారి హక్కులను కాపాడటం అందరి బాధ్యతని అన్నారు. పిల్లలకు నాణ్యతతో కూడిన విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సౌకర్యాలు అందించాలని, భద్రతతో కూడిన బాల్యం ఇవ్వాలని తెలిపారు. పిల్లల హక్కులను కాపాడటంలో తను కృషి చేస్తానని తెలిపారు. అన్ని ఎన్ జీఓలతో కలిసి "చైల్డ్ అడ్వకసీ ఫోరం" ఏర్పాటు చేసి సమిష్టిగా పిల్లల హక్కులను కాపాడటం, చైల్డ్ ఫ్రెండ్లీ జిల్లాగా మార్చడానికి పని చేస్తున్నామని తెలిపారు. పిల్లల హక్కులకు భంగం కలిగిస్తే జేజే చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. మనం అందమైన బాల్యాన్ని పిల్లలకు బహుమతిగా అందించినప్పుడే నిజమైన బాలల దినోత్సవం అన్నారు. భద్రతతో ఎదిగేందుకు అందరం బాసటగా నిలుస్తామని, పిల్లల హక్కులను కాపాడుతామని, ఏ పిల్లలు బడి బయట ఉండకుండా చూస్తామని, బాల్యవినాహాలు, చైల్డ్ లేబర్ వ్యవస్థను రూపుమాపుతామని ప్రతిజ్ఞత చేస్తూ అందరిచే డాక్టర్ అనితా రెడ్డి చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, నిర్వాహకురాలు మానస, టీచర్స్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బుగులోనిలో భక్తుల కోలాహలం

- కొనసాగుతున్న వెంకటేశ్వర స్వామి జాతర
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- మొక్కులు సమర్పించిన ప్రముఖులు
- వైద్య శిబిరం ఏర్పాటు
- జాతర ప్రాంగణంలో భక్తుల విడిది
- బంధుమిత్రులతో కలిసి విందులు, వినోదాలు



**వరంగల్ వాయిస్, రేగొండ:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేగొండ మండలం తిరుమలగిరి శివారులో జరుగుతున్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తులతో కొలహాలంగా మారింది. శనివారం జాతరలో స్వామి వారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించారు.భక్తులు భారీగా తరలిరావడంతో జాతర ఆవరణమంతా సందడిగా మారింది.భక్తుల గోవింద నామస్మరణంతో గుట్ట మార్మోగింది.బ్రహ్మోత్సవాల్లో భాగంగా గుట్టపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి అలివేలు మంగ పద్మావతి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు కుర్మాచలం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పౌర్ణమి వెలుగుల్లో స్వామివారి దర్శనానికి భక్తులు రాత్రి పగలు తేడా లేకుండా బారులు తీరుతున్నారు.కోరిన కోరికలు నెరవేరాలని భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించారు.గండ దీపంలో నూనె పోసి దీపారాధన చేశారు.కార్తీకదీపం నడుమ బుగులోని గుట్టలు కళకళలాడాయి.తమ పిల్ల పాపలను చల్లంగా చూడాలని వేడుకుంటూ కోళ్లను, మేకలను బలి ఇచ్చి బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు ఆరగించారు.జాతరకు తరలివచ్చిన భక్తులు ముందుగా ఇప్పచెట్టు చుట్టూ ప్రదక్షిణాలు చేసి జాతర ప్రాంగణంలో విడిది చేశారు. జాతర ప్రాంగణంలో ఉన్న గుండంలో స్నానాలను ఆచరించి గుట్ట కింద ఉన్న శివాలయంలో మొక్కులు సమర్పించారు. అనంతరం మెట్ల ద్వారా గుట్ల పైకి చేరుకొని స్వామివారికి మొక్కులు సమర్పించారు. మండలంలోని గ్రామాల్లో నుంచి కాకుండా ములుగు వరంగల్, హనుమకొండ జిల్లాలు, హుజురాబాద్, మంథని,హైదరాబాద్, కరీంనగర్, ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు తరలివచ్చి మొక్కులు సమర్పించుకున్నారు.

## మొక్కులు సమర్పించుకున్న ప్రముఖులు..

బుగులోని వెంకటేశ్వర స్వామికి తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి మొక్కులు చెల్లించుకుంటారు.జాతరకు విచ్చేసిన మధుసూదనాచారికి ఆయన అభిమానులు నాయకులు స్వాగతం పలికారు. శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. అనంతరం ఎమ్మెల్సీ మధుసూదనాచారి గుట్ట కిందనున్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెట్ల వద్దనున్న స్వామి వారి పాదాలకు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో జాతరలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,వారి తనయులు సాంబారి సాయికుమార్, కిరణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి దంపతులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు

## వైద్య శిబిరాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ..

జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని, ఇప్పటివరకు 302మందికి వైద్యసేవలు అందించారని తెలిపారు. ఇందులో భాగంగా 23మంది జ్వరపీడితుల నుండి రక్త నమూనాలు సేకరించడం జరిగిందన్నారు.వైద్యపరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.

## ఏర్పాట్లలో జాతర కమిటీ నిమగ్నం..

జాతరలో మొదటి రోజు భక్తులు ఇబ్బంది పడడంతో జాతర కమిటీ ఏర్పాట్లు చేయడంలో నిమగ్నమయ్యారు. రోడ్లపై వాటర్ ట్యాంకర్లతో నీళ్లు చల్లించారు. అయినప్పటికీ స్నాన గుండాలలో మురుగునీరే దర్శనం ఇచ్చింది. దీంతో భక్తులు స్నానాలు ఆచరించకుండానే ఆ మురుగు నీరు పైన చల్లుకొని దైవ దర్శనానికి వెళ్లారు. అక్కడక్కడ కొన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ ఏర్పాట్లలో విఫలమయ్యాయినని వారికి వారే చర్చించుకున్నారు.

గుట్టపైకి వెళ్లే దారిలో జాతర కమిటీ సభ్యులు కూడా ఉండి క్యూలైన్లను సెట్ చేశారు. జాతర చైర్మన్ రెంటాల వెంకటస్వామి, ఈవోఓ బిల్లా శ్రీనివాస్, ధర్మకర్తలు భిక్షపతి, సుంకు అనిత, రాజేందర్, శివ, ఆకుతోట తిరుపతి, సుంకరి శ్రీధర్, నిమ్మల విజేందర్, గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీనివాస్, మాచర్ల రవి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పరిశీలించారు.

## జాతరలో పోలీసు బందోబస్తు..

అడుగడుగునా పోలీస్ సేవలు కనిపించాయి. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు ఆదేశాల మేరకు చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో రేగొండ ఎస్సై ఎన్ సందీప్ కుమార్,జాతరలో 120 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. జాతరలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలను చేపట్టారు.







# వరంగల్ ఏసీపీని కలిసిన జిల్లా పద్మశాలి సంఘం నాయకులు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా పద్మశాలి సంఘం కార్తీక వనభోజనాల ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ ఏసీపీని మట్టేవాడలో కలిశారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో పద్మశాలి కార్తీక వనభోజనాల కార్యక్రమం ఖిలా వరంగల్ కోట వాకింగ్ గ్రౌండ్ లో గత పదేళ్లుగా నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా ఈ నెల 24, ఆదివారం వనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పూజా, సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథులకు సన్మాన కార్యక్రమాలు, ప్రముఖ పద్మశాలి సినీ ప్రముఖులచే ఆటా పాటా కార్యక్రమాలు, అన్న ప్రసాద వితరణ సుమారుగా 5వేల మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పద్మశాలి రాజకీయ ప్రముఖులు మంత్రి, మేయర్, జాతీయ పద్మశాలి సంఘం, రాష్ట్ర పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు హాజరవుతారు. కాబట్టి, మీటింగ్ పర్మిషన్ ఇవ్వగలరని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వొడ్నాల నరేందర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్, పట్టణ అధ్యక్షుడు గోరంట్ల రాజు, సిటి వైస్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత, బైరి శ్యామ్, నరేష్ చంద్ర భరత్, చిలువేరు రాజేందర్, మండల శంకర్, తుమ్మ రమేష్, కూచన క్రాంతి, గజ్జెల ఓంకార్, బైరి మురళీ కృష్ణ, బండ వివేకానంద పాల్గొన్నారు.

# టీఆర్ పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా భిక్షపతి

**వరంగల్ వాయిస్, గజ్వేల్ :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్ పీఎస్) పూర్తి స్థాయి కమిటీ నిర్మాణ సమావేశం వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని ప్రజ్ఞపూర్ గ్రామం కల్యాణి గార్డెన్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్తీక మాసం వనబోజన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.






ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఏఎస్ పరికిపండ్ల నరహరి కార్యవర్గ సభ్యులకు కమిటీ నియామక పత్రాలను అందజేశారు. హనుమకొండ జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దాసరి భిక్షపతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా దుస్స శివశంకర్ నియమితులయ్యారు.

# సమగ్ర సర్వేను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేలో ప్రజలందరూ పాల్గొని తమ వివరాలు అందజేసి సర్వేకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు మాధవి సురేష్ కోరారు. శనివారం ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లి గ్రామంలో ఎన్యూమరేటర్ మాదాసి రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వే (కుల గణన) లో పాల్గొని ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు ఎస్సీ, బీసీ కులాల లెక్కలు తేల్చడానికి చొరవ చూపలేదని ప్రస్తుతం చేపట్టిన సమగ్ర సర్వే ద్వారా ఆయా కులాల లెక్కలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడిందని,

తద్వారా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయడానికి, భవిష్యత్తులో ఎస్సీలకు, బీసీలకు రాజ్యాధికారం చేపట్టడానికి ఈ సర్వే ఉపకరిస్తుందని తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వాటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లయ్య, మాదాసి భిక్షపతి, గుండాల రాధమ్మ, మాదాసి సబిత తదితరులు పాల్గొన్నారు.

# సీఐ సతీష్ కు జన్మదిన శుభాకాంక్షలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ టౌన్ సీఐ సతీష్ ను కుక్కల రాజు ,తోట బిక్షపతి , కపిల్, సతీష్,రాజు యాదవ్ లు ఆయన జన్మదినం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా సేవలందించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.

# అలకాపల్లి కిషోర్ మృతికి వెంకట్రాములు సంతాపం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తుమ్మలకుంట నివాసి అలకాపల్లి కిషోర్ శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సీపీఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.పార్థీవ దేహంపై పుష్పగుచ్చాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. కిషోర్ కు భార్య ఇద్దరు కొడుకులు తల్లిదండ్రులు ఉన్నారు. చిన్నప్పటి నుంచి రాజకీయాల్లో కిషోర్ చురుకుగా ఉండేవాడని, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా వరంగల్ లోకసభ స్థానానికి పోటీ చేశారని, ప్రజా సమస్యలపై స్పందించేవాడని, వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. అంతిమయాత్రలో పలువురు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

# 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టాలని వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యాకాస సంఘాల ఆధ్వర్యంలో ఏఐసీటీయూ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏం సాగర్, ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పుల్ల రమేష్, పాశం రవి, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి, ఐఎఫ్ టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్రా ప్రతాప్, చుంచు జగదీశ్వర్, సీఐటీయూ జిల్లా నాయకుడు గున్నాల ప్రభాకర్, రైస్ సంఘం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిరెడ్డి శ్రీనివాస్, వల్లందాస్ కుమార్ పాల్గొన్నారు.

# ఉపన్యాస పోటీల్లో సెయింట్ గాబ్రీయల్ విద్యార్థులు




**వరంగల్ వాయిస్, కాజీపేట :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన"పచ్చదనం పరిశుభ్రత"అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలలో కాజీపేట్ సెయింట్ గాబ్రీయల్ విద్యార్థులు అనీష్, సహజ, నై ధ్రువ, హర్ష, సుహాస్, బిందు, వరుణ్ లు ఇంచార్జి టీచర్ పావని పర్యవేక్షణలో ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొని ఆహుతులు ఆలోచింపజేసే ఉపన్యాసాలు చేశారు. ఫలితతాలను త్వరలో తెలియజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# సాహిబా ప్రేమలో..
# మునిగితేలుతున్న విజయ్



అగ్ర హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం భారీ సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన 'సాహిబా' పేరుతో హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌లో నటించారు. 'హీరియే..' గీతంతో పాపులర్ అయిన స్వరకర్త, గాయని జస్లీన్ రాయల్ ఈ పాటను కంపోజ్ చేయడం విశేషం. ఈ గీతంలో విజయ్ దేవరకొండకు జోడీగా రాధిక మదన్ నటించారు. సుధాంశు సరియా దర్శకత్వం వహించారు. శుక్రవారం ఈ ఆల్బమ్‌ను విడుదల చేశారు. వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో మెలోడీ ప్రధానంగా ప్రేమలోని సున్నిత భావోద్వేగాల్ని ఆవిష్కరిస్తూ ఈ పాట సాగింది. ఇందులో విజయ్ దేవరకొండ ఫొటోగ్రాఫర్‌గా కనిపించారు. 'హీరీయే..' గీతం తరహాలోనే 'సాహిబా' సైతం సంగీత ప్రపంచంలో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని మ్యూజిక్ డైరెక్టర్ జస్లీన్ రాయల్ ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ పాన్ ఇండియా చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ జరిగింది. ఈ సినిమాతో పాటు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో పీరియాడిక్ చిత్రంలో నటిస్తున్నారు విజయ్ దేవరకొండ.



# యానిమల్‌ను బీట్ చేయనున్న పుష్ప 2

మరో 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటిస్తున్న ఈ సినిమాకు సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 05 విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ ఇప్పటికే స్టార్ట్ అయ్యాయి. రేపు బీహార్ రాజధాని పాట్నాలోని గాంధీ మైదాన్‌లో పుష్ప 2 ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పుష్ప రన్ టైం దాదాపు 3 గంటల కంటే ఎక్కువ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే దీనికి ఇంకా రెండు పాటలతో పాటు ప్యాచ్ వర్క్ యాడ్ చేయాల్సిఉందట. ఇవి కూడా జోడిస్తే.. రన్ టైం 3.40 గంటల వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే ఈ మధ్య వచ్చిన సినిమాలలో ఇదే అత్యధిక రన్‌టైంతో వచ్చిన సినిమాగా రికార్డులకెక్కుతుంది. ఎందుకంటే ఇంతకుముందు వచ్చిన సందీప్ రెడ్డి వంగా యానిమల్ చిత్రం 3:21 గంటల రన్ టైంతో వచ్చింది.






# ఆఫర్ ఇస్తానంటే..
# వార్నింగ్ ఇచ్చి వచ్చేశా..?

**కావ్యా థాపర్**

టాలీవుడ్ బిజీ హీరోయిన్స్‌లో కావ్యా థాపర్ ఒకరు. ఓటీటీ మూవీ 'ఏక్ మినీ కథ' ఆమె తొలిహిట్ కాగా, ఫస్ట్ థియేటర్ హిట్ 'ఊరుపేరు భైరవకోన'. పూరీ జగన్నాథ్ 'డబుల్ ఇస్మార్ట్', రవితేజ 'ఈగల్', గోపీచంద్ 'విశ్వం' సినిమాలతో బిజీ హీరోయిన్‌గా అవతరించింది కావ్యా థాపర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన చేదు అనుభవం గురించి ఆమె మాట్లాడుతూ 'నేను నటిని కావడం మా నాన్న కల. ఆ కల నిజం చేయడానికే మోడలింగ్‌లోకి అడుగుపెట్టా. మోడల్‌గా వచ్చిన గుర్తింపే, తర్వాత కాలంలో నన్ను హీరోయిన్‌ని చేసింది. కెరీర్ పరంగా ఇప్పుడు సంతృప్తిగా ఉన్నా. భవిష్యత్ కూడా ఆశాజనకంగానే ఉంది. అయితే, నాకు ఈ స్థాయి తేలిగ్గా రాలేదు. కెరీర్ ప్రారంభంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. మోడలింగ్ చేస్తున్న కొత్తలో ఓ వ్యక్తి ఆఫర్ ఇస్తానని నన్ను తన ఆఫీస్‌కి పిలిచాడు. తీరా వెళ్లాక, 'కమిట్మెంట్ ఇస్తే నాలుగు యాడ్స్ ఆఫర్ ఇస్తా..' అన్నాడు. నాకు అలాంటివి ఇష్టం ఉండదనీ, మరోసారి పిలవొద్దని వార్నింగ్ ఇచ్చి తిరిగొచ్చేశాను. గ్లామర్ ఫీల్డ్‌లో ఇలాంటివి సహజమని అప్పుడే అర్థమైంది. అందుకే.. బలహీనతలకు దూరంగా.. ఆత్మగౌరవంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నా. దేవుడి దయవల్ల ఆ తర్వాత నాకు అలాంటి అనుభవాలేం ఎదురుకాలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కావ్య థాపర్.



# మెరుగైన జీవనానికి పుస్తక పఠనం

- **రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్**
- **నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని హనుమకొండ అశోకా కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను శనివారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి రియాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన సుంకిరెడ్డి నారాయణ రెడ్డి రచించిన తెలంగాణ చరిత్ర పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే ప్రముఖ న్యాయవాది ఏరుకొండ జయశంకర్ రచించిన 'చెదిరిన స్వప్నం రాజీవ్' పుస్తకాన్ని జయశంకర్ తో కలిసి విడుదల చేశారు. అనంతరం గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారానే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఏడు నవచేతన సంస్థ హనుమకొండలో పుస్తక ప్రదర్శనను నిర్వహించడం, ఎంతో మంది ప్రముఖుల రచనలను అందుబాటులో ఉంచడం అభినందించదగిన విషయమన్నారు. నవచేతన బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జరుగనున్న ఈ పుస్తక ప్రదర్శనలో అన్ని రకాల పుస్తకాలపై 10 నుంచి 30 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యాసంస్థలు, గ్రంథాలయాలు, పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, న్యాయవాది ఏరుకొండ జయశంకర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, బుక్ హౌస్ మేనేజర్ ఎర్ర నాగరాజు, సిబ్బంది తాండూరు గోపి, అకినపల్లి రమేశ్, టి.సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లోపాలు లేకుండా చూడండి

- **సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్లు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 19వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకరా టి.ఎస్., రిజ్వాన్ బాషా షేక్, రాహుల్ శర్మ, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన రూట్ మ్యాప్ పై చర్చించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. సీఎం రాక మొదలుకుని అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, అభివృద్ధి పనుల సమీక్ష, తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ బయలుదేరే వరకూ షెడ్యూల్ ప్రకారం పర్యటన సాగేలా ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, కుడా, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా సదానందం గౌడ్

- **ఘనంగా సన్మానించిన బీసీ సంఘం నాయకులు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ డీఈఓ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గా నియమితులైన అనగాని సదానందం గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కోల ప్రతాప్, పెరుమాండ్ల అనిల్, పంజాల మధు, బొమ్మగాని ఆదర్శ్, శనిగరపు సుమన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈషా ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడోత్సవాలు

**ప్రారంభించిన ఏసీపీ పార్థసారధి**

**వరంగల్ వాయిస్, జనగామ :** స్థానిక మినీ స్టేడియం ధర్మకంచలో ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16వ గ్రామీణ క్రీడోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనగామ ఏసీపీ పార్థసారధి, సీఐ దామోదర్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట రెడ్డి, తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోర్ సింగ్, గంగిశెట్టి మనోజ్ కుమార్ పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన వాలీబాల్ పోటీలో జనగామ జిల్లాలోని 12 మండలాల నుంచి మొత్తం 25 టీంలు పాల్గొన్నాయి. ఇందులో సుమారు 200 మంది క్రీడాకారులు, 10 మంది విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ సభ్యులు జలజ, జ్యోతి, రవి చందర్, శ్రీ ప్రియ,



అనిల్, రోహిత్, రూప, ప్రణవ్, మొహినోద్దీన్, రణధీర్, గాయత్రి, సంతోష్, మహేశ్వరి, అనంత లక్ష్మి, భారతి సోనీ, శ్రీలత, సాయి రత్న, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.



# పూర్వ విద్యార్థుల ఔదార్యం

**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ధర్మసాగర్ లో 1971 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు కృష్ణమూర్తి, కేదారి, రాధాకృష్ణమూర్తి, జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ షూస్ వితరణ చేశారు. శనివారం పాఠశాల ఇంచార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థి, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు, ఎలుకుర్తి గ్రామ నివాసి కేదారి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ధర్మసాగర్ లో చదివిన వేలాదిమంది ప్రస్తుతం ఉన్నత స్థానంలో స్థిరపడ్డారన్నారు. కొందరు విదేశాలకు కూడా వెళ్లి అక్కడే స్థిరపడినట్లు తెలిపారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంతా చక్కటి క్రమశిక్షణతో, పట్టుదలతో ఉత్తీర్ణులై మంచి స్థానానికి చేరుకోవాలన్నారు. మరో వక్త కృష్ణమూర్తి మాట్లాడుతూ పేదరికంలో ఉన్న మా కుటుంబం అప్పటి గురువులు చెప్పిన విద్యతోనే ఈ స్థితికి చేరుకోగలిగామన్నారు. గురువులు చెప్పే మాటలను సరియైన పద్ధతిలో వినియోగించుకొని ఉన్నత చదువులకు వెళ్లాలన్నారు. పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు కిరణ్మయిచే వితరణ చేసిన సహపంక్తి భోజనాలతో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, పద్మజ, రాజమ్మ, కృష్ణ, ప్రసన్న పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి రాజీనామా



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీకి జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ తో పాటు ఇతర కమిటీ సభ్యులు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు సాధబోయిన రాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దయ్యాల ప్రణయ్ కుమార్ తదితరులు గత రెండు సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో కొనసాగుతున్నారు. అయితే అనివార్య, వ్యక్తిగత కారణాల దృశ్యా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీని వీడాలని నిర్ణయించుకున్నట్లు వారు ప్రకటించారు. ఈ మేరకు రాజీనామా లేఖను పంపించారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీలో మాకు సహకరించిన పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మహేష్ గౌడ్, బొమ్మరగోని ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com